




# కరపత్రం

SINCE 2014

మంగళవారం ఏప్రిల్ 01 2025 | సంపుటి :0 | సంచిక : 169 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


# హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబులిటీ సెంటర్.. సీఎం రేవంత్‌ను కలిసిన వ్యాన్‌గార్డ్ సీఈవో

- హైదరాబాద్ ప్రపంచస్థాయి గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ హబ్ గా ఎదుగుతోంది.
- మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, ఫేస్‌బుక్, ఆపిల్ వంటి దిగ్గజ కంపెనీలు ఇప్పటికే ఇక్కడ తమ సెంటర్లు ఏర్పాటు చేశాయి.
- టెక్ రంగంలో AI, డీప్ టెక్నాలజీ, ఫిన్‌టెక్, హెల్త్‌టెక్ తదితర విభాగాల్లో హైదరాబాద్ కీలక కేంద్రంగా మారుతోంది.
- తెలంగాణ ప్రభుత్వం GCC లను మరింత ప్రోత్సహిస్తూ అనేక విధానాలను రూపొందిస్తోంది.



హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబులిటీ సెంటర్ ఏర్పాటు చేయబోతున్నట్లు వ్యాన్‌గార్డు సంస్థ ప్రకటించింది.

హైదరాబాద్: హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబులిటీ సెంటర్ ఏర్పాటు చేయబోతున్నట్లు వ్యాన్‌గార్డు సంస్థ ప్రకటించింది. దేశంలోనే తొలి కార్యాలయాన్ని హైదరాబాద్‌లోనే స్థాపించనున్నట్లు వెల్లడించింది. వ్యాన్‌గార్డు కంపెనీ ప్రతినిధులు సోమవారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ కార్యాలయం అందుబాటులోకి వస్తే.. 2500 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఏఐ, డేటా సెంటర్, మొబైల్ ఇంజినీరింగ్ నిపుణులకు అవకాశాలు లభించనున్నట్లు సంస్థ ప్రతినిధులు సీఎంకు వివరించారు. ప్రభుత్వ సానుకూల పాలసీల వల్లే హైదరాబాద్‌ను ఎంచుకున్నట్లు వ్యాన్‌గార్డ్ సీఈవో తెలిపారు. హైదరాబాద్‌లో అన్ని రంగాల నిపుణులు ఉన్నారని సీఈవో చెప్పారు. హైదరాబాద్‌ను గ్లోబల్ కేపబులిటీ సెంటర్ల హబ్‌గా చేస్తామని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

## హైదరాబాద్ ఓఆర్ఆర్‌పై టోల్ ఛార్జీల పెంపు




2 లో

## ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనన్న టీజీఐఐసీ.. ఖండించిన హెచ్‌సీయూ

- కంచ గచ్చిబౌలి భూములపై టీజీఐఐసీ కీలక ప్రకటన చేసింది.
- ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేసింది.

2 లో

## కొన్ని శక్తులు రెచ్చగొట్టే ప్రయత్నం చేసినా.. ఓపికతో ఉండాలి.. రంజాన్ వేడుకల్లో హరీశ్‌రావు





- భారతదేశం మతాలకతీత సోదరభావంతో ముందుకు సాగాలి
- శాంతి, ఓర్పుతో కలిసి పనిచేయాలని పిలుపు
- రెచ్చగొట్టే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- రాష్ట్ర అభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా కృషి చేయాలి

2 లో

## బుల్డోజర్లు.. జేసీబీలు

చూసి నెమళ్లు సాయం కోరుతున్నాయి: కేటీఆర్



- హెచ్‌సీయూ సమీపంలోని కంచ గచ్చిబౌలి భూముల విషయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇప్పటికైనా స్పందించాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. భూముల వ్యవహారంపై 'ఎక్స్' వేదికగా ఆయన స్పందించారు.

2 లో

## గ్రూప్-1 అభ్యర్థుల అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి

ఎంఐఎం, భారాస, కాంగ్రెస్ పార్టీలన్నీ ఒక్కటేనని భాజపా నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.

2లో



## ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్.. వరంగల్ మహిళా మావోయిస్టు మృతి

దంతేవాడ: ఛత్తీస్‌గఢ్ అడవుల్లో మరోసారి ఎన్‌కౌంటర్ జరిగింది. బస్తర్ ప్రాంతంలో సోమవారం భద్రతా సిబ్బంది, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఓ మహిళా మావోయిస్టు మృతి చెందింది. ఆమెను వరంగల్ వాసి రేణుకగా గుర్తించారు. మృతురాలి తలపై రూ.25 లక్షల రివార్డు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

దంతెవాడ, బీజాపుర్ జిల్లాల సరిహద్దులోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు నక్కినట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో డీఆర్‌జీ సిబ్బంది యాంటీ-నక్సలైట్ ఆపరేషన్ చేపట్టారు. ఈక్రమంలో మావోయిస్టులు కాల్పులకు తెగబడగా.. భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరిపారు. ఎన్‌కౌంటర్ అనంతరం ఘటనాస్థలంలో ఓ మహిళా నక్సలైట్ మృతదేహాన్ని గుర్తించినట్లు అధికారులు తెలిపారు.

మృతురాలిని తెలంగాణలోని వరంగల్‌కు చెందిన రేణుక అలియాస్, ఛైతి అలియాస్ సరస్వతిగా గుర్తించారు. ఈమె మావోయిస్టు స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలిగా వ్యవహరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రెస్ టీమ్ ఇన్‌ఛార్జ్‌గా ఉన్నట్లు పేర్కొన్నారు.

2 లో



## వాతావరణశాఖ చల్లని కబురు.. తెలంగాణకు వర్ష సూచన



2 లో

# సంపాదకీయం

## నిజంగా హర్షణీయం!

కోవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని సమూలంగా మార్చేసింది. దాని పర్యవసానాల్లో ఒకటి, బయటికి వెళ్లే పనిలేకుండా చేయగలిగే పనుల గురించి ఆలోచించడం. అలాంటి ఒక కారణంతో మొదలైన 'హర్షణీయం' తెలుగు పాడ్‌కాస్ట్, సమస్త సాహిత్య ప్రపంచాన్ని తెలుగు గడపలోకి తెచ్చిపెట్టింది. అంతేనా? అనువాద ప్రపంచంలోకి అడుగుపెట్టాలనుకునే ఏ భాషవారికైనా ఒక ఆన్ లైన్ నిధిగా రూపొందింది.2020 మార్చ్‌లో ముందు తెలుగులో ప్రారంభమై, తర్వాత తెలుగు – ఆంగ్లంగా మారి, అటుపై ఆంగ్లంలోకి కూడా వ్యాపించిన ఈ పాడ్‌కాస్ట్ 'నూరు మంది అనువాదకుల' సిరీస్‌ను ఇటీవలే ముగించుకుంది. ఇందులో మలయాళం, తమిళం, కన్నడం, గుజరాతీ లాంటి భారతీయ భాషల్లోంచి ఆంగ్లంలోకి అనువదిస్తున్నవారితో పాటు– థాయి, ఉజ్బెక్, వియత్నమీస్, హంగేరియన్, తుర్కిష్, నార్వేజియన్, మంగోలియన్, కిస్వాహిలీ లాంటి భాషల ఆంగ్లానువాదకుల ఇంటర్వ్యూలు ఉన్నాయి.దోస్తోవ్‌స్కీ ఉపరితల అంశాల మీద సమయం వృథా చేయరని చెబుతారు, గతేడాదే 'బ్రదర్స్ కరమజోవ్'కు మరో ఆంగ్లానువాదం వెలువరించిన మైకేల్ ఆర్. కట్జ్. మనిషిని మలిచే కీలక క్షణాలు, విశ్వాసం, నైతికత, హింస, తీవ్రోద్వేగాల మీద దోస్తోవ్‌స్కీ దృష్టి ఉంటుందని అంటారు. పంతొమ్మిదో శతాబ్దపు రష్యన్ సాహిత్యాన్ని బోధించే మైకేల్ సుమారు 20 రష్యా నవలల్ని అనువదించారు.దోస్తోవ్‌స్కీ 'నోట్స్ ఫ్రమ్ అండర్‌గ్రౌండ్'లోని తొలి 30 పేజీలు అనువాదానికి అసలు లొంగనివని ఆయన అభిప్రాయం. ఒక పుస్తకం పుట్టించే తక్షణ స్పందనే దాన్ని అనువాదానికి పూనుకునేలా చేస్తుందని చెబుతారు అరుణవ సిన్హా. పదహారేళ్ల కాలంలో సుమారు 80 పుస్తకాల్ని బంగ్లా నుంచి ఆయన ఆంగ్లంలోకి అనువదించారు.సగటున ఏడాదికి ఐదు పుస్తకాలు! ఒక దానిలో దిగితే అందులో మునిగిపోవడమే ఇంత వేగంగా అనువదించడానికి కారణమంటారు. ఫుట్‌నోట్ ఇవ్వాల్సి రావడాన్ని ఒక వైఫల్యంగా చూస్తారు హిందీ, ఉర్దూ నుంచి అనువాదాలు చేసే అమెరికన్ డైసీ రాక్‌వెల్. భాషల మీద ప్రేమతో ఆమె దాదాపు పదిహేను భాషలు నేర్చుకున్నారు. ఇంకా, కరీమ్ అబ్దుల్ రహమాన్ (కుర్దిష్), జెస్సికా కోహెన్ (హీబ్రూ), లోలా రోజర్స్ (ఫిన్నిష్) లాంటివాళ్లు ఈ పాడ్‌కాస్ట్‌లో తమ ఆలోచనలను పంచుకున్నారు. అనువాద క్రాఫ్ట్‌తో పాటు మొత్తంగా అనువాద ఎకో సిస్టమ్ గురించి ఇంత విస్తారంగా ఒకేచోట మాట్లాడిన పాడ్‌కాస్ట్ ప్రపంచంలో ఇంకోటి లేదని ఐస్‌లాండిక్ అనువాదకురాలు విక్టోరియా క్రిబ్ కితాబునివ్వడం హర్షణీయం అందుకున్న ప్రశంసల్లో ఒకానొకటి.మూడు దశాబ్దాలుగా స్నేహితులైన ఇంజినీరింగ్ క్లాస్‌మేట్లు హర్ష, అనిల్, గిరి ఉద్యోగాలు చేస్తూనే, పాఠకులుగా తమ అభిరుచితో 'హర్షణీయం' మొదలుపెట్టారు. ఇందులో హర్ష కథకుడు, అనిల్ అనువాదకుడు, గిరి సాంకేతిక నిపుణుడు. వక్తలను ఎంచుకోవడం, ప్రశ్నలు కూర్చుకోవడం ముగ్గురూ కలిసి చేస్తారు. ఎడిటింగ్ బాధ్యత కుదిరినవాళ్లు తీసుకుంటారు. ఇంటర్వ్యూలు మాత్రం అనిల్ చేస్తారు.సాహితీవేత్తలను ఇంటర్వ్యూలు చేయడంలో ప్రొఫెసర్ మృణాళిని 'అక్షర యాత్ర' తమకు స్ఫూర్తి అంటారు. ముందు తెలుగు రచయితల సంభాషణలతో మొదలుపెట్టి, తర్వాత ఇరవై నాలుగు రాష్ట్రాల్లోని పర్యావరణవేత్తల అభిప్రాయాలకు వేదికై, బిభూతీభూషణ్ బంధోపాధ్యాయ 'వనవాసి' నవలను యాభై వారాలు ఆడియోగా ఇచ్చి, తర్వాత అనువాదకుల వైపు మళ్లారు. లోప్రొఫైల్‌లో ఉండే అనువాదకుల మెయిల్స్, కాంటాక్ట్ నంబర్స్ సంపాదించడం, వాళ్లకు తమ వివరాలు చెబుతూ సందేశాలు పంపడం, ఒక్కోసారి ఎనిమిది నెలల తర్వాత కుదురుతుందని చెబితే వేచివుండి(ఉదా: మైకేల్ కట్జ్) మళ్లీ సంప్రదించడం, ప్రశ్నలు ముందే పంపడం, విదేశీయుల సమయాన్ని బట్టి రాత్రుళ్లు మాట్లాడటం, వివాదాల జోలికి పోకుండా పుస్తకాల మీదే ఫోకస్ పెట్టడం వీళ్ల పనితీరు. ఎక్కువ అనువాదాలు జరిగే ఫ్రెంచ్, జర్మన్, స్పానిష్, ఇటాలియన్ అనువాదకులు కూడా సహజంగానే ఈ పాడ్‌కాస్ట్‌లో చోటుచేసుకున్నారు.'ది హర్షణీయం పాడ్‌కాస్ట్ అండ్ ఇట్స్ ఇటాలియన్ లిటరేచర్ ఇన్ ట్రాన్స్‌లేషన్' పేరుతో 'ద గ్లోబల్ లిటరేచర్ ఇన్ లైబ్రరీస్ ఇనీషియేటివ్' 2024 నవంబర్‌లో వీళ్ల పాడ్‌కాస్ట్‌ను ప్రస్తావించడం విశేషం. కొన్నింటికి కాలం కూడా కలిసిరావాలి. ఇంకో కాలంలో అయితే ఇలాంటిది జరిగే అవకాశం లేదు. కొన్ని మెయిల్స్‌తో, ఒక్క ఫోన్‌కాల్‌తో ప్రపంచంలో ఎక్కడో ఉన్నవారితో సంభాషించడం ఎలా సాధ్యం? కాని కలిసొచ్చే కాలంలో కూడా ఎంతమంది ఇలాంటి పనికి పూనుకున్నారు? అందుకే వీళ్ల పని హర్షణీయం.తెలుగు భాషలోని 56 అక్షరాలన్ని దేశాల వారితోనైనా మాట్లాడాలని సరదాగా వీళ్లు పెట్టుకున్న లక్ష్యం నెరవేరింది. అనువాదకుల సిరీస్‌లో భాగంగా, గతేడాది ప్రతిష్ఠాత్మక బుకర్ ఇంటర్నేషనల్ ప్రైజ్ లాంగ్‌లిస్ట్‌లోని పదముగ్గురు అనువాదకులతోనూ సంభాషించారు. ఈ ఏడాది లాంగ్‌లిస్ట్‌లోని రిఫరెన్సుల్ని సాక్షాత్తూ 'ఇంటర్నేషనల్ బుకర్ ప్రైజ్' అడ్మినిస్ట్రేటర్ ఫియమెత్తా రోకో ఇచ్చి ఇంటర్వ్యూలకు సహకరించడం వీళ్ల విశ్వసనీయతకు చిహ్నం. ఈ సంభాషణలు ఈ ఏప్రిల్‌లోనే ప్రసారం అవుతాయి. అక్కడివాళ్లను ఇక్కడికి తెస్తున్నారు సరే, తెలుగువాళ్లు అటుపోయే మార్గమేమిటి? 'తెలుగులో గొప్ప రచయితలు చాలామంది ఉన్నారు. కానీ ముందు ఆంగ్లంలోకి అనువాదం కావడంబీ ముఖ్యంగా యూకే, యూఎస్‌లో ప్రచురితం కావడం అతిపెద్ద సవాలు. దానికి నాణ్యమైన అనువాదకులతో పాటు నిబద్ధత ఉన్న ప్రచురణకర్తలు అవసరం' అని చెబుతారు అనిల్. తెలుగు సాహిత్యంలో ఆ వాతావరణం క్రమంగా చోటుచేసుకుంటోందనీ, రెండేళ్లలో సానుకూల మార్పు చూడబోతున్నామనీ అంటారు. ఇది ఇంకోరకంగా హర్షణీయం.

# బుల్డోజర్లు.. జేసీబీలు

## చూసి నెమళ్లు సాయం కోరుతున్నాయి: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

"400 ఎకరాల విలువైన స్థలాన్ని నాశనం చేస్తూ గ్రీన్ మర్డర్‌కు పాల్పడుతున్నారు. ఆ స్థలంలో బుల్డోజర్లు, జేసీబీలు తిరుగుతున్నాయి. వాటిని చూసి అక్కడి నెమళ్లు సాయం కోసం చూస్తున్నాయి. ఇప్పటికైనా రాహుల్ గాంధీ నోరు విప్పరా ఇవన్నీ చూస్తూ కూడా ఆయన మాట్లాడకపోతే ఎలా" అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ మేరకు కొన్ని వీడియోలు, ఫొటోలను కేటీఆర్ తన పోస్టుకు జత చేశారు.

కంచ గచ్చిబౌలి భూములపై టీజీఐఐసీ కీలక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేసింది. ప్రాజెక్టులో సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) భూమి లేదని తెలిపింది. ఈ మేరకు టీజీఐఐసీ ప్రకటన విడుదల చేసింది. "400ఎకరాల భూమి ప్రభుత్వ స్వాధీనంలో ఉంది. అటవీ భూమి అంటూ తప్పుడు ప్రచారం జరుగుతోంది. 400 ఎకరాలు రెవెన్యూ రికార్డుల్లోనూ ప్రభుత్వ భూమిగానే ఉంది. దీనిలో బఫెల్లో లేక్, పీకాక్ లేక్ లేవు. ప్రపంచస్థాయి ఐటీ మౌలిక వసతులు, అనుసంధానత పెంపు, తగినంత పట్టణ స్థలాల లభ్యత అనే ప్రభుత్వ ప్రాధాన్యానికి ప్రస్తుత ప్రాజెక్టు కట్టుబడి ఉంది" అని టీజీఐఐసీ

# ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనన్న టీజీఐఐసీ.. ఖండించిన హెచ్‌సీయూ

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కంచ గచ్చిబౌలి భూములపై టీజీఐఐసీ కీలక ప్రకటన చేసింది. ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేసింది. ప్రాజెక్టులో సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) భూమి లేదని తెలిపింది. ఈ మేరకు టీజీఐఐసీ వెల్లడించింది.

"కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదే. ఈ భూమి యజమాని తానేనని న్యాయస్థానం ద్వారా ప్రభుత్వం నిరూపించుకుంది. ప్రైవేటు సంస్థకు 21 ఏళ్ల క్రితం కేటాయించిన భూమిని న్యాయపోరాటం ద్వారా దక్కించుకుంది. అభివృద్ధికి ఇచ్చిన భూమిలో చెరువులు లేవు. సర్వేలో ఒక్క అంగుళం భూమి కూడా సెంట్రల్ యూనివర్సిటీది కాదని తేలింది. కొత్తగా చేపడుతున్న అభివృద్ధి ప్రణాళిక అక్కడ ఉన్న రాళ్ల రూపాలను దెబ్బతీయదు.

ప్రభుత్వం చేపడుతున్న ప్రతి ప్రణాళికలో స్థానిక సుస్థిరాభివృద్ధి, పర్యావరణ అవసరాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. ప్రాజెక్టును వ్యతిరేకించే కొందరు రాజకీయ నాయకులు విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారు. 400ఎకరాల భూమి ప్రభుత్వ స్వాధీనంలో ఉంది. అటవీ భూమి అంటూ తప్పుడు ప్రచారం జరుగుతోంది. 400 ఎకరాలు రెవెన్యూ రికార్డుల్లోనూ ప్రభుత్వ భూమిగానే ఉంది. దీనిలో బఫెల్లో లేక్, పీకాక్ లేక్ లేవు. ప్రపంచస్థాయి ఐటీ మౌలిక వసతులు, అనుసంధానత పెంపు, తగినంత పట్టణ స్థలాల లభ్యత అనే ప్రభుత్వ ప్రాధాన్యానికి ప్రస్తుత ప్రాజెక్టు కట్టుబడి ఉంది" అని టీజీఐఐసీ పేర్కొంది.

టీజీఐఐసీ ప్రకటనను ఖండించిన హెచ్‌సీయూ

కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనంటూ టీజీఐఐసీ చేసిన ప్రకటనను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఖండించింది. ఈ మేరకు హెచ్‌సీయూ రిజిస్ట్రార్ ఓ ప్రకటన విడుదల చేశారు. 2024 జులైలో అక్కడ ఎలాంటి సర్వే నిర్వహించలేదని, ఇప్పటి వరకు భూమి ఎలా ఉందన్నదానిపై ప్రాథమిక పరిశీలన మాత్రమే చేశారని అన్నారు. హద్దులకు అంగీకరించినట్లు టీజీఐఐసీ చేసిన ప్రకటనను ఖండిస్తున్నట్లు చెప్పారు. " ఇప్పటి వరకు భూమి సరిహద్దులు గుర్తించలేదు. దీనిపై హెచ్‌సీయూకి సమాచారం ఇవ్వలేదు. ఆ భూమిని యూనివర్సిటీకే ఇవ్వాలని చాలా కాలంగా కోరుతున్నాం. భూమి కేటాయించడంతోపాటు పర్యావరణం, జీవ వైవిధ్యాన్ని కాపాడాలని

# ప్రధాని అందుకే ఆర్ఎస్ఎస్ కార్యాలయానికి వెళ్లారేమో: సంజయ్ రౌత్



ప్రధాని నరేంద్ర మోదీపై శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మోదీ ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించడంపై మాట్లాడుతూ.. గత పదేళ్లలో ఎన్నడూ ఆర్ఎస్ఎస్ కార్యాలయానికి వెళ్లని ప్రధాని ఇప్పుడు వెళ్లడం వెనక ముఖ్యమైన కారణం ఉండొచ్చని అన్నారు. ఆయన పదవీవిరమణ చేయాలని యోచిస్తున్నారని.. తన రిటైర్మెంట్ ప్రణాళికల గురించి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్‌తో చర్చలు జరపడానికే అక్కడికి వెళ్లి ఉంటారని అభిప్రాయం వ్యక్తంచేశారు.

### దేశ సంస్కృతి వటవృక్షం ఆరెస్సెస్

"ఆర్ఎస్ఎస్ దేశ నాయకత్వంలో మార్పును కోరుకుంటున్నట్లు నేను నమ్ముతున్నాను. వారు తదుపరి భాజపా చీఫ్‌ను ఎన్నుకోవాలనుకుంటున్నారు. ఆ సంస్థ నియమాల ప్రకారం మోదీ కూడా రాజకీయాలకు రిటైర్మెంట్ ప్రకటించాలని అనుకుంటున్నారు. అందుకే ఆయన మోహన్ భాగవత్‌ను కలిసి రిటైర్మెంట్ పత్రాన్ని సమర్పించడానికి వెళ్లి ఉంటారు. అయితే మోదీ రాజకీయ వారసుడు మహారాష్ట్ర నుంచే వస్తాడని బలంగా నమ్ముతున్నాను" అని సంజయ్ రౌత్ అన్నారు.

### 2029లోనూ మోదీనే దేశ ప్రధాని: దేవేంద్ర ఫడణవీస్

ప్రధాని నరేంద్ర మోదీ రిటైర్మెంట్‌పై సంజయ్‌రౌత్ చేసిన వ్యాఖ్యలను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కొట్టిపడేశారు. మోదీ నాయకత్వంలో తాము ఇంకా చాలా ఏళ్లు పని చేస్తామని అన్నారు. 2029లోనూ ఆయన ప్రధానిగా సేవలందిస్తారని పేర్కొన్నారు. సమర్థవంతమైన నాయకుడు తమను నడిపిస్తున్నప్పుడు వారసుడి కోసం వెతకాల్సిన అవసరం ఏముంటుందని ప్రశ్నించారు.

11 ఏళ్ల క్రితం ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రధాని మోదీ తొలిసారిగా ఆదివారం నాగ్‌పుర్‌లోని సంఘ్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. తొలుత డా.హెడ్గేవార్ స్మృతి మందిరానికి వెళ్లిన ప్రధాని.. సంస్థ వ్యవస్థాపకుడు డా.కేశవ్ బలిరామ్ హెడ్గేవార్, రెండో సర్‌సంఘ్‌చాలక్ ఎంఎస్ గోళ్వాల్కర్‌లకు నివాళులు అర్పించారు. అనంతరం స్మృతిభవన్‌లో ఆరెస్సెస్ పదాధికారులతో భేటీ అయి వారితో గ్రూప్‌ఫొటో దిగారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్)ను దేశ అజరామర సంస్కృతి, ఆధునికీకరణ వటవృక్షంగా అభివర్ణించారు. కాగా దేశ ప్రధానులు ఆర్ఎస్ఎస్ కార్యాలయాన్ని అధికారికంగా సందర్శించడం ఇది రెండోసారి. 2000 సంవత్సరంలో వాజ్‌పేయి మూడోసారి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దీనిని సందర్శించారు.

# గ్రూప్–1 అభ్యర్థుల అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి

**భారాస హయాంలో పేపర్ లీక్ అయింది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రూప్-1 మూల్యాంకనంలో అవకతవకల ఆరోపణలు.డిమాండ్లు: గ్రూప్-1 అభ్యర్థుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలి. న్యాయ విచారణ జరిపించాలి. కష్టపడి చదివిన అభ్యర్థులకు అన్యాయం కాకూడదు.**

మొదటిపేజీ తరువాయి

ఎంఐఎం, భారాస, కాంగ్రెస్ పార్టీలన్నీ ఒక్కటేనని భాజపా నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు పార్టీలు ఏకమయ్యాయని ఆరోపించారు. కాంగ్రెస్, భారాసకు ఓట్లున్నా పోటీ చేయడం లేదన్నారు. కాంగ్రెస్, భారాస కలిసి ఎంఐఎంను గెలిపించే ప్రయత్నం చేస్తున్నాయన్నారు.గ్రూప్–1 అభ్యర్థుల అభ్యంతరాలను రాష్ట్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో న్యాయ విచారణ చేయాలన్నారు. "భారాస హయాంలో గ్రూప్–1 పేపర్ లీక్ అయింది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రూప్–1లో అవకతవకలు జరిగాయని ఆరోపణలు వస్తున్నాయి. మూల్యాంకనంలో జరిగిన అవకతవకలను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి. న్యాయవిచారణ జరిపించాలి. కష్టపడి చదివిన అభ్యర్థులకు అన్యాయం చేయొద్దు" అని బండి సంజయ్ పేర్కొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్.. వరంగల్ మహిళా మావోయిస్టు మృతి

మొదటిపేజీ తరువాయి

ఆమె తలపై రూ.25లక్షల రివార్డు ఉన్నట్లు చెప్పారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో భారీఎత్తున తుపాకులు, ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలను భద్రతా సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు.తాజా ఎన్‌కౌంటర్‌తో కలిపి ఈ ఏడాది ఇప్పటివరకు ఛత్తీస్‌గఢ్‌లో 135 మంది మావోయిస్టులను భద్రతా సిబ్బంది హతమార్చారు. ఇందులో 119 మంది ఒక్క బస్తర్ డివిజన్‌లోనే మరణించినట్లు అధికారులు తెలిపారు. గత శనివారం సుక్మా, బీజాపుర్‌లో జరిగిన రెండు ఎన్‌కౌంటర్లలో 18 మంది మావోయిస్టులు చనిపోయారు. వీరిలో 11 మంది మహిళలే కావడం గమనార్హం.

# హైదరాబాద్ ఓఆర్ఆర్‌పై టోల్ ఛార్జీల పెంపు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై టోల్ ఛార్జీలను పెంచారు. రేపటి (ఏప్రిల్ 1) నుంచి పెరిగిన ఛార్జీలు అమలులోకి రానున్నాయి. కారు, జీపు, లైట్ వాహనాలకు కిలోమీటర్‌కు రూ.10 పైసలు పెంచారు. దీంతో ఈ ఛార్జీ రూ.2.34 నుంచి రూ.2.44కు పెరిగింది. మినీ బస్, ఎల్‌సీవీలకు కిలోమీటర్‌కు రూ.3.77 నుంచి రూ.3.94కు పెంచారు. 2 యాక్సిల్ బస్సులకు కి.మీకు రూ.6.69 నుంచి రూ.7కు పెంచారు. భారీ వాహనాలకు కి.మీకు రూ.రూ.15.09 నుంచి రూ.15.78కి పెంచారు. ఓఆర్ఆర్‌పై ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా సంస్థ టోల్ వసూలు చేస్తోంది.

# కొన్ని శక్తులు రెచ్చగొట్టే ప్రయత్నం చేసినా.. ఓపికతో ఉండాలి.. రంజాన్ వేడుకల్లో హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

అన్ని వర్గాల ప్రజలు పైకి వచ్చేలా ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉన్నదని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్ గత పదేండ్లలో హిందువుల అభ్యున్నతి కోసం ఏవిధంగా పాటుపడ్డారో.. అలాగే మైనారిటీల అభ్యున్నతి కోసం కూడా అంతే పాటుపడ్డారని తెలిపారు. సిద్ధిపేటలో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.


అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. రంజాన్ పండుగను హిందూ, ముస్లిం అనే భేదాభిప్రాయాలు లేకుండా చేసుకోవాలని సూచించారు. నిన్న ఉగాది పండుగ రోజు ముస్లింలు హిందువుల ఇండ్లలోకి వచ్చి బక్షాలు తిని.. ఉగాది శుభాకాంక్షలు తెలిపారని అన్నారు. ఈరోజు రంజాన్ పండుగ సందర్భంగా హిందువులు ముస్లిం సోదరులను అలయ్ బలాయ్ చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్నారని పేర్కొన్నారు. ఎన్నో ఏండ్ల నుంచి మన దేశం, రాష్ట్రం మతాలకతీతంగా సోదర భావంతో ఒకరి పండుగల్ని ఒకరు.. ఒకరి సంప్రదాయాన్ని మరొకరు గౌరవిస్తూ ఎంతో సఖ్యతతో జీవిస్తున్నారని తెలిపారు. కొన్ని శక్తులు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నప్పటికీ అందరూ ఓపికతో, శాంతితో, సౌభాగ్యంతో కలిసి మెలసి ఈ దేశ, రాష్ట్ర అభివృద్ధి కోసం సోదర భావంతో అందరం కలిసి కృషి చేయాలని కోరారు.

# వాతావరణశాఖ చల్లని కబురు.. తెలంగాణకు వర్ష సూచన

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: మండుతున్న ఎండలు, ఉక్కపోత వాతావరణం నేపథ్యంలో వాతావరణశాఖ చల్లని కబురు చెప్పింది. భూ ఉపరితలం వేడెక్కడంతో పలు తెలంగాణ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి మూడో తేదీ వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే వీలుందని తెలిపింది. నాలుగో తేదీన వర్ష ప్రభావం తక్కువగా ఉండే అవకాశముందని పేర్కొంది.వర్షాల కారణంగా 2, 3 తేదీల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 3–4 డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్,కామారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల్, వికారాబాద్ తదితర జిల్లాల్లో వర్షం కురిసే అవకాశముందని తెలిపింది. పలుచోట్ల ఈదురుగాలులు కూడా వీచే వీలుందని పేర్కొంది.



ఓంకారమమలేశ్వర మందిరం, మధ్య ప్రదేశ్

ద్వాదశ జ్యోతిర్లింగ స్తోత్రం
సౌరాష్ట్రే సోమనాథం చ శ్రీశైలే మల్లికార్జునం।
ఉజ్జయిన్యాం మహాకాళం ఓంకారమమలేశ్వరం॥
పరల్యాం వైద్యనాథం చ డాకిన్యాం భీమశంకరం।
సేతుబంధే తు రామేశం నాగేశం దారుకావనే॥
వారాణస్యాం తు విశ్వేశం త్ర్యంబకం గౌతమీతటే।
హిమాలయే తు కేదారం ఘుశ్మేశం చ శివాలయే॥

## ఏప్రిల్ 2025

శ్రీ విశ్వావసునామ సంవత్సర చైత్ర శుద్ధ తదియ మంగళవారం మొదలు వైశాఖ శుద్ధ తదియ బుధవారం వరకు ఇందలి తిథులు, నక్షత్రముల అంత్యములు వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును. వ = వర్జ్యం, శే.వ.= శేష వర్జ్యం, దు = దుర్ముహూర్తం, ల =లగాయితు, కు = వరకు,ఉ = ఉదయం, మ = మధ్యాహ్నం, సా = సాయంత్రం, రా = రాత్రి, తె = తెల్లవారు ఝామున (అనగా రేపటి ఉదయం) పంచాంగకర్త : శ్రీ తంగిరాల వెంకట కృష్ణ పూర్ణ ప్రసాద సిద్ధాంతి

| తేది | సూ.ఉ | సూ.అ |
|---|---|---|
| 1 | 5.59 | 6.08 |
| 5 | 5.56 | 6.10 |
| 10 | 5.51 | 6.10 |
| 15 | 5.49 | 6.11 |
| 20 | 5.45 | 6.12 |
| 25 | 5.42 | 6.13 |
| 30 | 5.39 | 6.14 |

| వారం | | | | | |
|---|---|---|---|---|---|
| **ఆది** రాహుకాలం సా.4.30ల 6.00 సా.దు.4.32 ల 5.21 | | **6** నవమి రా.11.38 పునర్వసు ఉ.10.00 సా.వ.6.00 ల 7.36 | **13** చైత్ర బహుళ పాడ్యమి పూర్తి చిత్త రా.7.41 రా.వ.1.54 ల 3.40 | **20** సప్తమి మ.2.06 పూర్వాషాఢ ఉ.7.36 మ.వ.3.46 ల 5.24 | ● **27** అమావాస్య రా.1.22 అశ్విని రా.1.07 రా.వ.9.23 ల 10.53 |
| **సోమ** రాహుకాలం ఉ.7.30ల 9.00 మ.దు.12.26 ల 1.15 మ.దు.2.53 ల 3.42 | | **7** దశమి రా.11.14 పుష్యమి ఉ.10.00 రా.వ.11.04 ల 12.42 | **14** పాడ్యమి ఉ.6.25 స్వాతి రా.10.18 తె.వ.4.29 ల | **21** అష్టమి మ.1.49 ఉత్తరాషాఢ ఉ.8.05 మ.వ.12.06 ల 1.42 | **28** వైశాఖ శుద్ధ పాడ్యమి రా.10.57 భరణి రా.11.28 ఉ.వ.10.03 ల 11.32 |
| **మంగళ** రాహుకాలం మ.3.00ల 4.30 ఉ.దు.8.24 ల 9.13 రా.దు.10.52 ల 11.39 | **1** చైత్ర శుద్ధ తదియ ఉ.5.54 భరణి మ.3.24 రా.వ.2.37 ల 4.07 | **8** ఏకాదశి రా.11.20 ఆశ్లేష ఉ.10.30 రా.వ.11.00 ల 12.39 | **15** విదియ ఉ.8.30 విశాఖ రా.12.49 ఉ.శే.వ.6.15 వ తె.వ.5.12 ల | **22** నవమి మ.1.03 శ్రవణం ఉ.8.08 మ.వ.12.04 ల 1.38 | **29** విదియ రా.8.36 కృత్తిక రా.9.53 ఉ.వ.10.40 ల 12.10 |
| **బుధ** రాహుకాలం మ.12.00ల 1.30 ఉ.దు.11.39 ల 12.27 | **2** చవితి ఉ.7.33 పంచమి తె.5.25 కృత్తిక మ.1.50 తె.వ.4.54 ల | **9** ద్వాదశి రా.11.56 మఖ ఉ.11.29 రా.వ.7.58 ల 9.40 | **16** తదియ ఉ.10.24 అనూరాధ తె.3.06 ఉ.శే.వ.6.57 వ | **23** దశమి మ.11.50 ధనిష్ఠ ఉ.7.42 మ.వ.2.40 ల 4.13 | **30** తదియ సా.6.23 రోహిణి రా.8.27 మ.వ.12.56 ల 2.26 రా.వ.1.47 ల 3.18 |
| **గురు** రాహుకాలం మ.1.30ల 3.00 ఉ.దు.10.01 ల 10.50 మ.దు.2.54 ల 3.42 | **3** షష్ఠి తె.3.28 రోహిణి మ.12.26 ఉ.శే.వ.6.24 వ సా.వ.5.46 ల 7.18 | **10** త్రయోదశి రా.1.01 పుబ్బ మ.12.58 రా.వ.8.45 ల 10.28 | **17** చవితి మ.12.00 జ్యేష్ఠ తె.5.02 ఉ.వ.9.08 ల 10.52 | **24** ఏకాదశి ఉ.10.14 శతభిషం ఉ.6.53 పూర్వాభాద్ర తె.5.42 మ.వ.12.58 ల 2.29 | |
| **శుక్ర** రాహుకాలం ఉ.10.30ల 12.00 ఉ.దు.8.23 ల 9.12 మ.దు.12.27 ల 1.16 | **4** సప్తమి రా.1.49 మృగశిర ఉ.11.17 రా.వ.7.24 ల 8.57 | **11** చతుర్దశి రా.2.32 ఉత్తర మ.2.53 రా.వ.12.05 ల 1.50 | **18** పంచమి మ.1.11 మూల పూర్తి మ.వ.1.03 ల 2.51 తె.వ.4.50 ల | **25** ద్వాదశి ఉ.8.21 ఉత్తరాభాద్ర తె.4.19 మ.వ.2.44 ల 4.15 | |
| **శని** రాహుకాలం ఉ.9.00ల 10.30 ఉ.దు.5.56 ల 7.33 | **5** అష్టమి రా.12.31 ఆరుద్ర ఉ.10.27 రా.వ.10.14 ల 11.48 | ○ **12** పూర్ణిమ తె.4.22 హస్త సా.5.10 రా.వ.2.00 ల 3.46 | **19** షష్ఠి మ.1.55 మూల ఉ.6.37 ఉ.శే.వ.6.37 వ సా.వ.4.37 ల 6.17 | **26** త్రయోదశి ఉ.6.11 చతుర్దశి తె.3.48 రేవతి రా.2.46 మ.వ.3.32 ల 5.02 | |

### పండుగలు - ముఖ్యదినములు

- 3 జగద్గురు శృంగేరి శ్రీ భారతీ తీర్థ మహా స్వామి వారి జన్మదినం
- 5 బాబూ జగజ్జీవన్‌రావు జయంతి
- 6 శ్రీరామ నవమి, భద్రాచలం, రామతీర్థం క్షేత్రాలలో శ్రీ సీతారాముల కళ్యాణం
- 7 ధర్మరాజ దశమి, పాలకొల్లు శ్రీ క్షీరారామలింగేశ్వర స్వామి కళ్యాణం
- 8 శ్రీవిష్ణు దోలోత్సవం, రుక్మిణీ పూజ సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వార్ల వార్షిక కళ్యాణం, వాడపల్లి తీర్థం
- 10 తిరుమల శ్రీవారి వసంతోత్సవారంభం మహావీర్ జయంతి
- 11 ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి వారి కళ్యాణం
- 12 చైత్రపూర్ణిమ, తిరుమల శ్రీవారి వసంతోత్సవ సమాప్తి హనుమత్ విజయోత్సవం, మండపాక యల్లారమ్మ తీర్థం కొండగట్టు చిన్న హనుమ జయంతి
- 13 మేష సంక్రమణం తె.5-32, అశ్విని కార్తె ప్రా.తె.5-32
- 14 అంబేద్కర్ జయంతి, సౌరవత్సరాది తమిళ సంవత్సరాది
- 16 సంకటహరచతుర్థి
- 17 రేలంగి మంటలాంబ వారి పెద్ద సేవ
- 18 గుడ్‌ఫ్రైడే
- 26 మాస శివరాత్రి
- 27 రేలంగి మంటలాంబ వారి తీర్థం, భరణి కార్తె ప్రా.3-33
- 30 అక్షయతృతీయ, సింహాచలక్షేత్ర చందనోత్సవం బసవ జయంతి, పరశురామ జయంతి భైరాయుగారి, శ్రీశ్రీ జయంతి








SREENIKA GROUP
APARTMENTS
RESIDENTAL PLOTS
VILLAS
HOLIDAY PLOTS
Corp. Office: Green Tech Square, Jubilee Hills, Hyd. Cell: 9515253549
Already completed 25 Projects Successfully

AVIGHNA VILLAS
PLOT AREAS 170-200 Sq.Yards
BUILT UP AREA 2800-3000 Sft
GATED COMMUNITY TRIPLEX VILLAS
hmda Growing Global APPROVED



Scan for Location

Location:
Sy. No. 468, Beside Aparna Canopy,
Gundla Pochampally,
Kompally, Hyderabad.
Ph. No. : +91 8982 43 8982

A PROJECT BY
SREENIKA INFRA
HYDERABAD.

# పేద మధ్యతరగతి ప్రజల జీవితాలను బలి కోరుతున్న కార్పొరేట్ ఆసుపత్రుల ధన దాహం



– బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి

కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రం మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మండలం అవుశాపూర్ కు చెందిన సందీప్ గౌడ్ అనే 35 సంవత్సరాల యువకుడు కడుపునొప్పితో బాధపడుతూ ఉప్పల్ లోని సిటీ న్యూరో హాస్పిటల్ కు వెళితే బాధితుడికి సరైన అవగాహన కల్పించకుండా న్యూరో హాస్పిటల్ లో డబ్బులకు కక్కుర్తి పడి వైద్యం చేస్తున్నట్టు నటించడం వల్ల ప్రాణాలు కోల్పోవడం జరిగిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.సమాజంలో కార్పొరేట్ వైద్యం పేరుతో చేస్తున్న ఈ దోపిడీని ప్రభుత్వాలు అరికట్టకపోతే ఈ విధమైన నిర్లక్ష్యాలకు సామాన్యులు సమిధలు అవ్వడం కాయం అని,ప్రభుత్వాలు ఇప్పటికైనా కళ్ళు తెరిచి ప్రభుత్వ వైద్య విద్య రంగాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని ఆయన అన్నారు..

# కాంగ్రెస్ పార్టీ రాచపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడిగా మూడెత్తుల మల్లేశం ఏకగ్రీవం



కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట మార్చి 31

ఇల్లందకుంట మండలం రాచపల్లి గ్రామ శాఖ అధ్యక్షునిగా నన్ను నియమించిన కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ క హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ కి ఇల్లందకుంట మండలం అధ్యక్షులు పెద్ది కుమార్ కి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులకు మరియు ఎన్ ఎస్ యు ఐ నాయకులకు) మరియు నా తోటి రాచపల్లి కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను

# కాంగ్రెస్ పార్టీ రాచపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడిగా మూడెత్తుల మల్లేశం ఏకగ్రీవం

కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట మార్చి 31

ఇల్లందకుంట మండలం రాచపల్లి గ్రామ శాఖ అధ్యక్షునిగా నన్ను నియమించిన కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ క హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ కి ఇల్లందకుంట మండలం అధ్యక్షులు పెద్ది కుమార్ కి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులకు మరియు ఎన్ ఎస్ యు ఐ నాయకులకు) మరియు నా తోటి రాచపల్లి కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను





# ఘనంగా రంజాన్ వేడుకలు..

– భక్తిశ్రద్ధలతో మత గురువుల ఆధ్వర్యంలో ప్రార్థనలు....

కరపత్రం శంకరపట్నం మార్చి 31

రంజాన్ పండుగ పురస్కరించుకొని ముస్లిం సోదరులు, మత గురువుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేకముగా మండపాల్లో భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు సోమవారం నిర్వహించారు. కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం ,శంకరా పట్నం మండలం లోని, కేశవపట్నం, మొలంగూర్, అంబాల్ పూర్ ,ఇప్పలపల్లె, కరీంపేట్, తాడికల్, ఏరడపల్లి గ్రామాలతో పాటు పలు గ్రామాల్లోని ముస్లిం సోదరులు రంజాన్ పండుగను పురస్కరించుకుని, రామదాన్ ఖరీఫ్ ఉపవాస దీక్షలు నెలరోజుల పాటు చేపట్టి, సోమవారం రంజాన్ పండగ సందర్భంగా, ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థన మందిరాల్లో ఉదయం ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం గ్రామాల్లోని హిందూ, ముస్లిం సోదరులు ఒకరికొకరు రంజాన్ శు భాకాంక్షలు తెలుపుకొని సోదర భావాన్ని వ్యక్తం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, హిందువులు, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.



# బాన్సువాడలో రంజాన్ వేడుకల్లో పాల్గొన్న పోచారం, కాసుల

కరపత్రం బాన్సువాడ మార్చి 31

బాన్సువాడ పట్టణంలో రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా వద్ద మైనార్టీ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మైనార్టీ సోదరులకు రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఎంతో కఠిన ఉపవాస దీక్షలు ఉంటూ రంజాన్ పండుగను జరుపుకోవడం అభినందనీయమని , ముస్లిం సోదరులు కుటుంబ సభ్యులతో ఆనందంగా రంజాన్ పండుగ జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్









జంగం గంగాధర్, నాయకులు అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, నార్ల సురేష్ గుప్తా, అలీబిన్ అబ్దుల్లా, సాహెబ్,ఏజాస్, రహీస్,నార్ల రవీందర్, గురు వినయ్, పిట్ల శ్రీధర్, నార్ల నందకిషోర్,అమీర్ చవుస్, లింగమేశ్వర్,హకీమ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాలూర మహాజన సభ...

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

బోధన్ డివిజన్ సాలూర మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ మహాజన సభ సంఘ పర్సన్ ఇంచార్జ్ చైర్మన్ అల్లె జనార్ధన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సభలో సంఘ కార్యదర్శి బి.బస్వంత రావు 2024-2025 అర్ధ వార్షిక నివేదికను, 2023-2024 అడిట్ నివేదికను ప్రవేశ పెట్టారు. వివరాలు చదివి వినిపించడంతో సభలో సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు అల్లె జనార్ధన్ మాట్లాడారు. సహకార సంఘాల బలోపేతానికి ఒకరికి ఒకరు సహకారాలు అందిస్తూ సహకార వ్యవస్థను అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్ళడానికి ప్రభుత్వం, రైతులు సహకరించాలని ఆయన కోరారు. సాలూర సహకార సంఘ అభివృద్ధికి అన్ని రకాల సహాయ




సహకారాలు అందిస్తున్న బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, బ్యాంక్ చైర్మన్ కుంట రమేష్ రెడ్డి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. 619మంది సంఘ సభ్యులకు గాను 324 సభ్యులకు రైతు ఋణ మాఫీ వచ్చిందని, మిగతా సభ్యులకు కూడా త్వరగా వర్తింపు చేయాలని అదే విధంగా 2 లక్షల పైన కూడా మాఫీ చేయాలని, వరి,సన్ ఫ్లవర్ పంటల కొనుగోలు కేంద్రాలను త్వరగా ఏర్పాటు చేయాలని, సభలో



సభ్యులు తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పర్సన్ ఇంచార్జ్ మెంబర్లు డి.సందీప్ రెడ్డి, ముట్టెన్ గంగారం, బి.దేవేంధర్ పటేల్, శివకాంత్ పటేల్, సంగేపు భూమన్న, బచ్చుసాయిలు, గంటె హొట్లప్ప, ఏఎంసి డైరెక్టర్ సంగేపు భూమన్న, శివాలయ కమిటీ అధ్యక్షుడు లోక లక్ష్మణ్, గ్రామ పెద్దలు, అల్లె రమేష్, కన్నె సాయి రెడ్డి, డిస్కో సాయిలు, బండే శివరాజ్, గంటే వీరేష్, కన్నె లక్ష్మణ్ , బాగే శ్రీకాంత్, శివపూజ శంకర్, రత్నేల్లి లింగయ్య , క్రిభకో మేనేజర్ లక్ష్మి నారాయణ రెడ్డి, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నవోదయలో ప్రభంజనం సృష్టిస్తున్న ద్రోణ విద్యార్థులు

– నాలుగేళ్లుగా జిల్లా మొదటి స్థానం సాధించిన ద్రోణా విద్యార్థులు

కరపత్రం బాన్సువాడ మార్చి 31

విద్యార్థులను అత్యుత్తమంగా ఉపాధ్యాయుల తోపాటు విద్యార్థికి చదువు పట్ల నిబద్ధత ఏకగ్రతతో ఉంటే ఎటువంటి లక్ష్యాలు అయినా సాధించవచ్చుని ద్రోణ నవోదయ విద్యార్థులు ఆచరణలో చూపెడుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. బాన్సువాడ పట్టణంలోని ద్రోణ నవోదయ కోచింగ్ సెంటర్ 2022 సంవత్సరం నుండి 2025 వరకు వరుసగా నాలుగేళు ్లగా జిల్లా మొదటి స్థానాన్ని సాధించి విద్యారంగంలో తమ ప్రస్థానాన్ని విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉపాధ్యాయులు చేస్తున్న కృషి ఎంతో ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ద్రోణ నిర్వాహకులను అభినందిస్తున్నారు. ఇటీవల నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో కేంద్రానికి చెందిన 11 మంది విద్యార్థులు నవోదయ పాఠశాలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులు అభినందిస్తున్నారు. 2025 సంవత్సరానికి గాను




జిల్లాలో మొదటి స్థానాన్ని సాధించిన సాయి అనుదీప్ రెడ్డి, ద్వితీయ స్థానం అశ్విన్ గౌడ్ లకు ద్రోణ



యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు అభినందిస్తున్నారు.

అరుదైన రికార్డులు సృష్టిస్తున్న ద్రోణ విద్యా సంస్థ

విద్యార్థికి క్రమశిక్షణతో పాటు ఉత్తమ విద్య అందించే దిశగా ద్రోణ కోచింగ్ కేంద్రం 2019లో ప్రారంభమై ఎప్పటికప్పుడు తమ నైపుణ్యాన్ని మెరుగుపరచుకుంటూ విద్యార్థులను ఏడాది ఏడాది తమ రికార్డులను పదిలం చేసుకుంటూ ఉమ్మడి జిల్లా స్థాయిలో తమకంటూ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. విద్యార్థి సమాజంలో ఉన్నతంగా ఎదిగేందుకు ప్రాథమిక విద్య ఎంతో ముఖ్యమని విద్యార్థికి బలమైన పునాది ప్రాథమిక విద్యనేనని విద్యార్థులను నవోదయ, సైనిక్ పాఠశాలలకు ఎంపికవుతున్న విద్యార్థుల సంఖ్య పెరుగుతుండడంతో విద్యార్థులు తమ పిల్లలకు ద్రోణలో కోచింగ్ ఇప్పించేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు.

# ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ముస్లింలు...

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

బోధన్ పట్టణంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం రంజాన్ పండుగ పురస్కరించుకుని పట్టణ శివారులోని ఈద్గా వద్ద జామీద్ మసీద్ ఉస్మానియా ఈద్గా కమిటీ నేతత్వంలో ఆఫీస్ నసీరుద్దీన్ ఇమామ్ చే ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ పండుగ శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈద్గా దగ్గర కమిటీ సభ్యులు ప్రార్థనల కోసం వచ్చే ముస్లిం సోదరుల కోసం అన్ని రకాల సౌకర్యాలను కల్పించారు. ఈద్గా వద్ద ఏర్పాట్లకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగా శంకర్, పాషా, తూము శరత్ రెడ్డి లు ఈద్గా వద్ద కు చేరుకుని ముస్లీం లకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జామీ మజీద్ ఉస్మానియా ఈద్గా కమిటీ పెద్దలు మహ్మద్ గానమ్, ముకిమ్, బాబు ఖాన్, అబ్దుల్





సమి, ఇలియాస్, జాకీర్ హుస్సేన్, వాహెబ్, యూనిస్ పటేల్, అస్లాం బిలాల్, అద్నాన్, అర్బాస్ ఖాన్, రాయల్, మత పెద్దలు, నాయకులు తదితరులు ఉన్నారు.